క్లుప్తంగా

నాయకులకు హనిమిరెడ్డి పరామర్శ


రాజశేఖర్‌ను పరామర్శిస్తున్న చిన హనిమిరెడ్డి

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని రాచపూడి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త మన్నెం రాజశేఖర్‌ను నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి సోమవారం పరామర్శించారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు. హనిమిరెడ్డి వెంట నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు స్థానిక నాయకులు ఉన్నారు.

అద్దంకి: వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావును హనిమిరెడ్డి పరామర్శించారు. ఇటీవలన ఆయన భార్య అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసందే. పరామర్శించిన వారిలో స్థానిక పార్టీ నాయకులు ఉన్నారు.

అక్రమ మద్యం అరికట్టేలా చర్యలు

కారంచేడు: గ్రామాల్లో అక్రమం మద్యం, అక్రమం మాదకద్రవ్యాల విక్రయానికి చెక్ పెట్టేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎస్‌ఐ వీ వెంకట్రావు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని ముస్లిం కాలనీ, ఉప్పరపాలెం, మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు సాగుతున్నట్లు తెలిసిందన్నారు. ఈదాడిలో ఒక వ్యక్తి నుంచి 13 క్వార్టర్ బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకొని అరెస్టు చేశామన్నారు.

చేలల్లో నీరు నిల్వ ఉండకూడదు


పత్తి పంటపై సూచనలు చేస్తున్న ఏడీఏ శ్రీనివాసరావు

మార్టూరు: తుపాను దృష్ట్యా కురిసిన వర్షం చేలల్లో నిల్వ ఉండకూడదని ఏడీఏ కేవీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఏవో కిరణ్ కుమార్, వ్యవసాయ సిబ్బందితో కలిసి ఏడీఏ పలు గ్రామాల్లో పర్యటించి రైతులు తక్షణం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. బొబ్బేపల్లి, రాజుగారి పాలెం గ్రామాల్లోని మొక్కజొన్న, పత్తి మినుము పంటలను పరిశీలించి రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

ఎస్‌జీటీ టీచర్లకు సర్దుబాటు కౌన్సెలింగ్

అద్దంకి: ఎస్‌జీటీ టీచర్లకు సర్దుబాటు కౌన్సెలింగ్ నిర్వహించారు అధికారులు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో సోమవారం ఎంఈవోలు సుధాకరరావు, గంగాధరరావు, బొమ్మనంపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో అదనంగా ఉన్న 33 మంది టీచర్లకుగాను ఐదుగురిని అవసరమైన చోట సర్దుబాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో సర్దుబాటు అయినట్లు చెప్పారు. వీరిలో 17 మందికి కొత్త ప్రాంతాల్లో సర్దుబాటు చేశామని, త్వరలో వీరందరికి ఉత్తర్వులు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో అన్ని టీచర్స్ యూనియన్ నాయకులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా అన్నదాన వితరణ



చీరాల: ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి వారి మనస్సుల్లో పదిలంగా నిలిచిన వ్యక్తం వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు కోంద్రు బాబ్జి అన్నారు. వైఎస్సార్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం రాత్రి స్థానిక కారంచేడు గేటు సెంటర్‌లో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు బాబ్జి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి గోలి గంగాధరరావు, పులిపాటి భూషణం, బట్టు పోతురాజు, తలకాయల సుధీర్, వాసిమళ్ళ రత్నం, దిగుమర్తి అబ్రహం, చారి, కృపారావు, దీపక్, ప్రదీప్, నాయకులు, కార్యకర్తలు, జెఎంజె యూత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ

పర్చూరు (చినగంజాం): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం పర్చూరులో నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకను పురస్కరించుకొని పెద్ది వారిపాలెంనకు చెందిన ఆయన వీరాభిమాని నలతోటి సుధాకర్ నాగులపాలెంలోని నాగుబడి రంగయ్య బధిరుల పాఠశాలలో 60 మంది విద్యార్థులకు ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాగంగా పెద్ద కేక్‌ను కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతర ం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అభిమానులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌కు నివాళులర్పించి మాట్లాడుతున్న ఇన్‌చార్జి చిన హనిమిరెడ్డి


వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్, పార్టీ నాయకులు


మార్టూరులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు


చినగంజాంలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, నాయకులు

తెలుగు ప్రజల గుండెచప్పుడు వైఎస్సార్

- వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు
- ఘనంగా వైఎస్సార్ వర్ధంతి
- ఆయన సేవలను గుర్తు చేసుకున్న ప్రజలు, నాయకులు, కార్యకర్తలు

చీరాల/వేటపాలెం: తెలుగు ప్రజల గుండెచప్పుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని నాయకులు పేర్కొన్నారు. చీరాలలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ రాజశేఖరరెడ్డి కొన్ని తరాలకు గుర్తుండేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. అలానే ఆయన తనయుడు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. అనంతరం చీరాల ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బొనిగల జైసన్‌బాబు, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, కో–ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, చీరాల రూరల్ మండల అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, పార్టీ నాయకులు గవిని శ్రీనివాసరావు, దామర్ల శ్రీకృష్ణ, కావూరి రమణారెడ్డి, వాసిమళ్ల శ్రీను, వాసు, చిరంజీవి, సలగల అమృతరావు, ఎం.రత్నారెడ్డి, చిలుకోటి శ్రీను, బందారు జ్వాలానరసింహం, శిఖా సురేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

✦ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన సంక్షేమ రాజ్యంగా విరా జిల్లిందని వేటపాలెం జెడ్పీటీసీ సభ్యురాలు బండ్ల తిరుమలాదేవి పేర్కొన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకొని మండల పరిధిలో నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దేశాయిపేట పంచాయతీ నీలకంఠాపురంలోగల అనాధవృద్ధ శరణాలయంలో రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.


చీరాల ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు


రామన్నపేటలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న జెడ్పీటీసీ

✦ రామన్నపేటలోని జెడ్పీటీసీ ఇంటి శాంతినికేతనం మహిళా మండల అధ్యక్షురాలు గుమ్మడి సుశీల ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పేరిసెట్ల పద్మజ, బండ్ల విజయ, బులసల రామలక్ష్మి, పింజల ప్రసన్నలక్ష్మి, బులసల పద్మ, రమాదేవి, దేవన తిరుమల రాధాదేవి, రేణుక, చార్వాని, హైమావతి, జ్ఞానమాంబ, రిషిత పాల్గొన్నారు.


చినగంజాంలో వృద్ధుల ఆశ్రమంలో పండ్లు పంచుతున్న బ్రహ్మానందరెడ్డి

ఊరూరా 'పెద్దాయన'కు నివాళులు..

మార్టూరు/చినగంజాం/యద్దనపూడి/కారంచేడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి మార్టూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మార్టూరులోని ప్రభుత్వ కార్యాలయాల వద్దగల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మండల కన్వీనర్ పఠాన్ కాలేషా వలి ఆధ్వర్యంలో మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ మైనార్టీ సెల్ నాయకుడు గడ్డం మస్తాన్‌వలి స్థానిక వెంకయ్య ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు మిఠాయిలు పంచిపెట్టారు.

● కారంచేడులో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావులు అన్నారు. కారంచేడు కాలువ సెంటర్, ఉప్పరపాలెం, ఎస్సీ కాలనీల్లోని వైఎస్సార్ విగ్రహాల వద్ద వైఎస్సార్‌కు నివాళులర్పించారు. మండలంలోని స్వర్ణ, ఆదిపూడిలో గ్రామ సర్పంచ్ నాదెండ్ల నాగరాజు, వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. తిమిడెదపాడులో మండల కన్వీనర్ దండా చౌదరిబాబు, వైవీ పాలెంలో యత్రం లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ భవనం పద్మావతి, కారంచేడు ఉప్పరపాలెం, ఎస్సీ కాలనీల్లోని వైఎస్సార్ విగ్రహాల వద్ద వైఎస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైఎస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ పాపారావు, జేసీఎస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, దగ్గుబాడులో ముల్లా నూర్‌అహ్మద్, జరుబులవారిపాలెంలో గ్రామ సర్పంచ్ మాదాసు కుమారి, రంగప్పనాయుడువారిపాలెంలో కొర్రపాటి అనీల్, వెంపరాల సుబ్బారాయుడు, షేక్ మీరయ్య, తేళ్ల చింపిరమ్మ, దుడ్డు మోషే, యార్లగడ్డ కోటయ్యలు పాల్గొన్నారు. కొడవలివారిపాలెంలో గ్రామ సర్పంచ్ కొడాలి మోహన్‌కృష్ణ, కేశవరప్పాడులో గోగినేని సతీష్, వేమూరి మాధవి, కుంకలమర్రులో మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్, గ్రామ సర్పంచ్ ఈదర సౌందర్య, ఎంపీటీసీ సభ్యురాలు చుక్కా రత్నకుమారిలు పాల్గొన్నారు.

● చినగంజాంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏ చంద్రారెడ్డి, బీ ఏడుకొండలు రెడ్డి,ఉమాశంకర్ రెడ్డి,ఎం సునీల్,ఏ సూరి, కమల దాసు పాల్గొన్నారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం స్థానిక వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో ఏ రామకృష్ణారెడ్డి, కే నాగమల్లేశ్వరరావు, ఎం హేమంత్ కుమార్ రెడ్డి, ఎస్ శ్రీనివాసరెడ్డి, అక్కల కిరణ్ కుమార్ రెడ్డి, షేక్ షాకీర్, యూ ఆదినారాయణ, సుభానిఖాన్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అడివీధి పాలెం గ్రామంలో మోటుపల్లి ఎంపీటీసీ కొండూరి గోవింద్, దైవాల రామకృష్ణారెడ్డి, సోమరాజులు గ్రామంలోని వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

● పర్చూరులోని బొమ్మల సెంటర్ నందు వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగులపాలెం, ఉప్పుటూరు, బోడవాడ, చెరుకూరు, కొత్తపాలెం, నూతలపాడు తదితర గ్రామాలలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో గాజుల రమేష్, కోట శ్రీనివాసరావు, పేరం సుబ్బారావు, పాలేరు వీరయ్య,వై తిరుమలేశ్వరరావు, కే ఇస్సాక్, గేరా స్వరాజ్ కుమార్, తులసి నాగమణి, మల్లా శ్రీనివాసరావు, కంచనపల్లి రమేష్, ఎం కుమార స్వామి, ఎం శాంతారావు, కే ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

✦ ఇంకొల్లులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు అధ్యక్షతన వైఎస్సార్‌కు నివాళులర్పించారు. స్థానిక స్థూపం సెంటర్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజక వర్గ వాణిజ్య విభాగం కన్వీనర్ చిన్ని పూర్ణారావు, బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ కార్యదర్శి షేక్ బాబుల్లా, మద్దినేని హనుమంతరావు, తాజి కొంజ ఎలియాజర్, షేక్ షంషుద్దీన్, ఎంపీటీసీలు రావి పేరయ్య, టీ చలమయ్య,జెట్టి శంకర్, సుబ్బారావు, కే చలమయ్య, ఎస్‌కే మాలిక్, బండారు ప్రసంగి, పెదపూడి వందనం, డోగిపర్తి చెన్నకేశవరావు, తాడికొండ సురేష్, బండారు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. వంకాయలపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ భవనం రామిరెడ్డి, అంకిరెడ్డి, కాసు రాఘవరెడ్డి, మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామస్వామి రెడ్డి, గ్రామ ప్రజలు వైఎస్సార్‌కు నివాళలర్పించారు.


పర్చూరులో వైఎస్సార్ వర్ధంతి నిర్వహిస్తున్న నాయకులు

✦ యద్దనపూడి మండలంలో గన్నవరంలో జేసీఎస్ మండల కన్వీనర్ ధూళిపాళ్ల వేణు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చెరుకూరి వేణు, గడగొట్టు శ్రీనివాసరావు, ఆరె సంజీవరెడ్డి, దేవగిరి సుబ్బారెడ్డి, కాకాని లక్ష్మయ్య, లేళ్లపల్లి రమేష్‌బాబు, పఠాన్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.చిమటవారిపాలెంలో మాజీ జిల్లా కార్యదర్శి ముఠ్వల రాంబాబు, గనిపిశెట్టి రమేష్ , గనిపిశెట్టి శ్రీనివాసరావు, టంకసాల చెంచురామయ్య, దుర్గారావు, గనిపిశెట్టి వెంకట్రావు, రామకోటయ్య, చిమట శ్రీరాములు, కంచర్ల శ్రీనివాసరావు, తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూనూరులో ఎస్సీ కాలనీలో బొందు ఆనంద్, యన్నం శ్రీనివాసరావు, పూనూరు గ్రామ సెంటర్‌లో బొబ్బేపల్లి శ్రీకాంత్, ఎండ్లూరి సబీసాహెబ్, తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాగర్లమూడి ఎస్సీ కాలనీలో సర్పంచ్ తమ్మలూరి ఎమ్మెలమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.


చిమటవారిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వైఎస్సార్ సేవలు మరువలేనివి.. చిన హనిమిరెడ్డి

అద్దంకి/మేదరమెట్ల/అద్దంకి రూరల్: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు చేసిన సేవలు మరువలేనివని అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక 20వ వార్డులోని వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి హనిమిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక చైతన్య మహిళా మండలి బధిర, మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ మహానేత పాలనను ప్రజలు ఎప్పటికి మరవలేరన్నారు. కార్యక్రమంలో నాయకులు కాకాని రాధకృష్ణమూర్తి, బీవీకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు బాలు, కోటేశ్వరరావు, జబ్బార్, వార్డు ఇన్‌చార్జిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

✦ కొరిశపాడు మండలం రావినూతల గ్రామంలో సర్పంచ్ విజయవీణ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హనిమిరెడ్డి పాల్గొని వైఎస్సార్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేదరమెట్ల పార్టీ కార్యాలయం వద్ద, బొడ్డువానిపాలెం, కొరిశపాడు, ప్రాసంగులపాడు, పీ.గుడిపాడు గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమంలో సర్పంచ్ బొనిగల ఎలీశమ్మ, వైస్ ఎంపీపీ నరేష్‌బాబు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వై.రత్నారెడ్డి, మాజీ సర్పంచ్‌లు జజ్జర ఆనందరావు, పేరం నాగలక్ష్మీ, మాజీ ఎంపీపీ చీరాల రాధాకృష్ణమూర్తి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


రావినూతలలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పానెం చిన హనిమిరెడ్డి

✦ బల్లికురవ మండలం కొప్పరపాలెం గ్రామంలో జరిగిన వైఎస్సార్ వర్ధంతికి చిన హనిమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. ఉప్పమాగులూరు, సోమవరప్పాడు, మల్లాయపాలెం, కొణిదెన, నక్క బొక్కలపాడు, అంబడిపూడి, కొమ్మినేనివారి పాలెం, వల్లాపల్లి, కొప్పరపాడు పలు గ్రామాల్లో అన్నదానాలు చేపట్టారు.

✦ పంగులూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ సందిపోగు బుజ్జి ఆధ్వర్యంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అలవలపాడు, పంగులూరు, బూదవాడ, కల్లవారిపాలెం, నార్నేవారిపాలెం, బైటమంజులూరు, కోటపాడు గ్రామంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, బూదవాడ గ్రామ సర్పంచ్ ఇస్తర్ల మార్తమ్మ, కోటపాడు మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కల్లంవారిపాలెం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కల్లంవారిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


కారంచేడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైస్ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీ, నాయకులు


మేదరమెట్ల పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ వర్ధంతిలో నేతలు,అభిమానులు


ఇంకొల్లులో అన్నదానం నిర్వహిస్తున్న నాయకులు


కారంచేడు కాలువ సెంటర్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

జాగ్రత్తలతో పంటలను కాపాడుకోవాలి


కారంచేడులో పంటలను పరిశీలిస్తున్న అధికారులు


పంటనష్ట వివరాలను నమోదు చేస్తున్న అధికారులు

చీరాల రూరల్: రెండు రోజులు క్రితం కురిసిన భారీ వర్షాలకు మునిగిపోయిన పంటలను తగిన జాగ్రత్తలతో కాపాడుకోవాలని బాపట్ల వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న మినుము, వేరుశనగ, వరి పంట పొలాలను సోమవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు చీరాల, వేటపాలెం మండలాలలో పర్యటించారు. దెబ్బతిన్న ఆయా పొలాలను స్వయంగా పరిశీలించారు. ఎంత మేరా నష్టం వాటిల్లిందోననే వివరాలను వారు చీరాల వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం బాపట్ల కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మురళి, ఆర్. బాలమురళీధర్ నాయక్‌లు మాట్లాడారు. తడిసిన కాయలు మొలకెత్తకుండా ఉండటానికి ఉప్పుద్రావణం 0.5 శాతం, ఫెర్రస్ సల్ఫేట్ 5 గ్రాములు, 20 గ్రాముల యూరియా ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. చీరాల మండలంలో 100 ఎకరాల్లో మినుము, 50 ఎకరాల్లో వేరుశనగ, 100 ఎకరాల్లో నారుమడి, 100 ఎకరాల్లో వరి నీట మునిగి వరకు రైతులు నష్టపోయినట్లుగా ప్రాథమిక అంచనా వివరాలను చీరాల మండల వ్యవసాయ శాఖ ఏడీఏ కట్టిబోయిన ప్రభాకరరావు అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పి. మధువాణి, వ్యవసాయాధికారిణి ఐ. సుమతి, ఆయా గ్రామాల వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

కారంచేడు: గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పాటు, ఎగువ నుంచి వస్తున్న వరదలతో కారంచేడు ప్రాంతంలో ముంపునకు గురయిన వరి చేలను బాపట్ల వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. సోమవారం మండల కేంద్రమైన కారంచేడు, ఆదిపూడి, స్వర్ణ, కుంకలమర్రు గ్రామాల్లోని ముంపుకు గురియిన వరి చేలను ఏఆర్ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ బీ కృష్ణవేణి రైతులకు సూచనలు చేశారు.

తృణధాన్యాలతో ఎక్కువ పోషకాలు

చీరాల అర్బన్: తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే తృణ ధాన్యాలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వేటపాలెం ప్రాజెక్టు ఏసీడీపీఓ ఎం .సుచిత్ర అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని బీ సెక్టార్ పరిధిలోని ప్రకాష్‌నగర్, జైశంకర్ నగర్, అరిటాకుల నగర్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా ర్యాలీ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, బాలికలు, హైస్కూల్ పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి వారి హిమోగ్లోబిన్ శాతాన్ని తెలియజేశారు. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వలన రక్తహీనతను అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కుముద్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు వనజ, సజీదబేగం, రేవతి, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

4న చీరాలలో 'నీ గానమే నా ప్రాణం'

చీరాల: అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో చీరాల వేదికగా 42వ నీ గానమే నా ప్రాణము కార్యక్రమాన్ని ఈనెల 4న నిర్వహిస్తున్నట్లు ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి వాసు గురుస్వామి, రాష్ట్ర సాంస్కృతిక ప్రచార కార్యదర్శి లక్ష్మణారెడ్డి సోమవారం తెలిపారు. చీరాలలో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి వేదికను ప్రతినిధులు పరిశీలించారు. ప్రతినిధులు మాట్లాడుతూ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి అనే మంది పూజ గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, గాయకులు పాల్గొంటున్నారన్నారు. బుధవారం ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఆధ్యాత్మిక భక్తి గీతాల ఆలాపన కార్యక్రమం జరుగుతుందన్నారు. చీరాల పరిసర ప్రాంతాలలోని అయ్యప్ప, భవాని, ఆధ్యాత్మిక భావాలు కలిగిన హిందువులందరూ కార్యక్రమాన్ని హాజరై విజయవంతం చేయాలన్నారు.